## సైబర్ మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

**చెరుకుపల్లి, మార్చి 5, ప్రభాతవార్త:** సైబర్ సెక్యూరిటీ, డిజిటల్ సెక్యూరిటీ పట్ల విద్యార్థిని విద్యార్థులు అవగాహన కలిగి ఉన్నాడని జి ఎం ఎస్ కె పి. లక్ష్మీ శిరీష అన్నారు. కావూరు ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన అవగాహన కార్యక్రమం ఆమె పాల్గొన్నారు. గర్భస్థ పిండ లింగ నిర్ధారణ వ్యక్తపట్ల విద్యార్థినులు తప్పనిసరిగా అవగాహన కలిగి ఉండాలని రైతు సూపర్వైజర్ రాజకుమారి అన్నారు. ప్రత్యుత్పత్తి వ్యవస్థ, ఆడవారిలో వచ్చే క్యాన్సర్ కారకాలు, పరిశుభ్రత, బాల్యవివాహాల గురించి హెల్త్ ఎడ్యుకేటర్ ఆర్ అరుణ విద్యార్థినులకు వివరించారు. ప్రభుత్వం చిన్నారులకు, గర్భిణీలకు, బాలింతలకు అందించే పౌష్టిక ఆహార పదార్థాలు, ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను అంగన్వాడి సూపర్వైజర్ సుబ్బమ్మ వివరించారు. ఫోన్లో వచ్చే అనవసర యాప్లను, మెసేజ్లు ఓపెన్ చేసి సైబర్ మోసాలకు గురికా వద్దని వారు తెలిపారు. కార్యక్రమంలో అంగన్వాడి కార్యకర్తలు శిరీష, దానమ్మ, వెంకటేశ్వరమ్మ, చైతన్య పాల్గొన్నారు.



# బాపట్ల జిల్లా వార్త



## సిసి రోడ్ నిర్మాణం సకాలంలో పూర్తి చేయాలి

**నిజాంపట్నం, మార్చి 5, ప్రభాతవార్త:** రహదారులు అభివృద్ధికి చిహ్నాలని ఎంపిడిఓ నాగలక్ష్మీ అన్నారు. గురువారం మండలంలోని ఆముదాలపల్లి, బాలావారిపాలెం, కొత్తపాలెం గ్రామాలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలలను, ఇంటి పన్ను వసూళ్ళను పరిశీలించారు. విద్యార్థుల సామర్థ్యాన్ని తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ విద్యార్థులకు అర్థమయ్యేలా పాఠ్యాంశాలను బోధించాలని ఉపాధ్యాయులకు సూచించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా బోధన పద్ధతులను నేర్చుకోవాలని కోరారు. పంచాయితీ కార్యదర్శులు ప్రత్యేక శ్రద్ధ వహించి ఇంటి పన్ను వసూళ్ళు నూరుశాతం పూర్తి చేయాలన్నారు. గ్రామాలలోని ప్రజలు పన్నులు చెల్లించి సహకరించాలన్నారు. పలు ఇళ్ళను సందర్శించి పన్నులు చెల్లించాలని కోరారు.



# విద్య భవన్ నిర్మాణానికి స్థల పరిశీలన

### 49 సెంట్ల స్థలంలో కార్యాలయాల సముదాయం
### ప్రతిపాదనలు పంపాలని అధికారులకు కలెక్టర్ ఆదేశం

**బాపట్ల, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో అన్ని విద్యాశాఖ కార్యాలయాలు ఒకే చోట ఉండేలా విద్య భవన్ నిర్మాణానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ వి. వినోద్ కుమార్ శ్రీకారం చుట్టారు. గురువారం బాపట్ల పట్టణంలోని



ఉప్పరపాలెం రైల్వే గేట్ సమీపంలో ఉన్న ఉర్దూ ఉప తనిఖీ అధికారి కార్యాలయ ప్రాంగణాన్ని ఆయన క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సుమారు 49 సెంట్ల విస్తీర్ణంలో విద్య భవన్ నిర్మించ నున్నట్లు వెల్లడించారు. విద్యాశాఖకు చెందిన వివిధ కార్యాలయాలన్నీ ఒకే ప్రాంగణంలోకి తీసుకురావడం ద్వారా పాలన మరింత సులభతరం అవుతుంద న్నారు. దీనికి సంబంధించిన సమగ్ర ప్రణాళికలు సిద్ధం చేసి, తక్షణమే ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు.

**ఆర్డబ్ల్యూఎస్ ల్యాబ్ సందర్శ**

అనంతరం పక్కనే ఉన్న ఆర్డబ్ల్యూఎస్ . వాటర్ టెస్టింగ్ ల్యాబ్‌ను కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ల్యాబ్ పనితీరును సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలన్నారు .ప్రజలకు అందుబాటులో ఉండాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల ఆర్డీవో గ్లోరియా, డీఈవో శ్రీనివాస్ సింగ్, తహసీల్దార్ షేక్ సలీమా తదితర అధికారులు పాల్గొన్నారు.

# మార్చి 12న ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభలు

**రేపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:** ఆర్టీసీ పరిరక్షణ, ఉద్యోగుల సమస్యల పరిష్కారం కోరుతూ ఆర్టీసీ స్టాఫ్ అండ్ వర్కర్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా రెండవ మహాసభలు రేపల్లెలో మార్చి 12వ తేదీ



నిర్వహిస్తున్నట్లు ఎస్‌డబ్ల్యూఎఫ్ రేపల్లె డిపో కార్యదర్శి ఎన్.వి.సాగర్ తెలిపారు. గురువారం రేపల్లె సిఐటియు కార్యాలయంలో జరిగిన సమావేశానికి డిపో కమిటీ అధ్యక్షుడు ఎస్.సురేష్ అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఎన్.వి.సాగర్ మాట్లాడుతూ స్త్రీ శక్తి ఉచిత బస్సులు ప్రవేశించిన అనంతరం ఆర్టీసీలో చోటుచేసుకుంటున్న సమస్యలను దృష్టిలో ఉంచుకుని భవిష్యత్‌ను నిర్దేశించుకోవడానికి సభలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ఈ మహాసభలకు ఎస్‌డబ్ల్యూఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె.సుబ్రహ్మణ్యం, రాష్ట్ర డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎ.అయ్యప్ప రెడ్డి, జిల్లా అధ్యక్షుడు ఎం.కుమార్, కార్యదర్శి పి.తిరుపతిరెడ్డి హాజరవుతారని ఆయన తెలిపారు. చీరాల, బాపట్ల, రేపల్లె ఆర్టీసీ డిపోల ఎస్‌డబ్ల్యూఎఫ్ నాయకులు, సభ్యులు పాల్గొంటారని ఆయన పేర్కొన్నారు. రేపల్లె డిపో గౌరవాధ్యక్షుడు, సిఐటియు బాపట్ల జిల్లా కోశాధికారి సిహెచ్.మణిలాల్ మాట్లాడుతూ ఆర్టీసీ ఉద్యోగులపై దాడులు పెరుగుతున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. విధినిర్వహణలో పని భారం పెరుగుతున్నదన్నారు. రేపల్లెలో జరిగే ఎస్‌డబ్ల్యూఎఫ్ మహాసభలను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఆర్టీసీ ప్రైవేటుపరం కాకుండా ఉండేందుకు ఉద్యమించక తప్పదని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో రేపల్లె ఎస్‌డబ్ల్యూఎఫ్ సభ్యులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రామదేవత సంబరాలు

**రేపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:** రేపల్లె పట్టణంలోని గ్రామదేవత అమ్మవారి సంబరాల కార్యక్రమం గురువారం ఘనంగా జరిగింది. ప్రత్యేక వాహనంలో అమ్మవారి విగ్రహాన్ని ఏర్పాటు చేసి గ్రామంలో ఉత్సవం నిర్వహించారు. పాతబస్తీలోని అంకమ్మ చెట్టు వద్ద నుంచి మహిళా భక్తులు అమ్మవారికి సమర్పించే సారెను ఊరేగింపుగా తీసుకువచ్చారు. వివిధ వేషధారణలతో ప్రదర్శించిన నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకర్షించాయి. గ్రామదేవత ఆలయం వద్ద భక్తుల భక్తిశ్రద్ధలతో సందడి వాతావరణం నెలకొంది. ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరిగాయి. భక్తులు మొకు ్కలు తీర్చుకున్నారు. ఆలయ అర్చకులు తీర్థప్రసాదాలను భక్తులకు అందజేశారు.



# దేశ భవిష్యత్తు విద్యార్థుల చేతుల్లోనే!

### సెయింట్ ఆన్స్ కాలేజీ రజతోత్సవాల్లో కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్

**బాపట్ల, మార్చి 5, ప్రభాతవార్త:** దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించే సారథులు నేటి విద్యార్థులేనని, దేశ భవిష్యత్తు వారి చేతుల్లోనే ఉందని బాపట్ల జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. గురువారం చీరాలలోని సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీ 25 ఏళ్ల ప్రస్థానాన్ని పూర్తి చేసుకున్న సందర్భంగా నిర్వహించిన రజతోత్సవ వేడుకలకు ఆయన



ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కళాశాల రజతోత్సవ ప్రత్యేక సంచికను (సావనీర్) ఆవిష్కరించారు. అనంతరం ఉత్తమ ప్రతిభ కనబరిచిన అధ్యాపకులకు, పూర్వ విద్యార్థులకు అవార్డులు, జ్ఞాపికలను అందజేశారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి కలెక్టర్ ప్రసంగిస్తూ ప్రపంచంలో నా స్థానం నెంబర్ వన్ కావాలనే బలమైన ఆకాంక్ష ప్రతి విద్యార్థిలో ఉండాలన్నారు. అప్పుడే అద్భుతాలు సాధించగలరు. కేవలం డిగ్రీల కోసమే కాకుండా, అంతర్జాతీయ ప్రమాణాలతో చదివితేనే భవిష్యత్తులో స్థిరపడగలరు అన్నారు.. మీ నిర్ణయాలే మీ జీవితాన్ని నిర్దేశిస్తాయి అన్నారు. విద్యార్థులు ప్రధానంగా మూడు సూత్రాలను పాటించాలని.. బాగా చదివి ఆర్థిక స్థోమత సాధించాలని, కుటుంబాన్ని బాగా చూసుకోవాలని, తద్వారా సమాజ సేవకు పునరంకితం కావాలన్నారు. డాక్టర్ నుంచి ఐఏఎస్ వరకు.. స్ఫూర్తిదాయక ప్రస్థానంతన వ్యక్తిగత జీవితంలోని ఆసక్తికర అంశాలను కలెక్టర్ విద్యార్థులతో పంచుకున్నారు. "నేను గొప్ప ఇంజినీర్ కావాలనుకున్నాను. కానీ బయాలజీలో 99 మార్కులు రావడంతో మెడిసిన్ వైపు వెళ్లాను అన్నారు. విదేశాలకు వెళ్లి పెద్ద డాక్టర్ కావాలని భావిస్తే.. దేశాన్ని విడిచి వెళ్లొద్దని నా తండ్రి చెప్పారు అన్నారు. అందువలననేమెడిసిన్ పూర్తి చేసి కర్ణాటకలోని ఓ ప్రభుత్వ ఆసుపత్రిలో పనిచేస్తున్నప్పుడు, అక్కడ కనీస సౌకర్యాలు లేక సర్జరీ చేయలేకపోయిన పరిస్థితి నన్ను కలచివేసింది. వ్యవస్థలో మార్పు తేవాలంటే అధికారం ఉండాలని గుర్తించి ఐఏఎస్ అధికారిగా మారాలని ఆయన తెలిపారు. నేడు నా వృత్తిలో ఎంతో సంతృప్తిగా ఉన్నాను" అని వివరించారు. సెయింట్ ఆన్స్ కళాశాల ఫౌండర్ చైర్మన్, మాజీ మంత్రి వనమ వెంకటేశ్వరరావును ఈ సందర్భంగా కలెక్టర్ ఘనంగా సన్మానించారు. 25 ఏళ్లుగా ఈ ప్రాంతంలో నాణ్యమైన విద్యను అందిస్తున్న యాజమాన్యాన్ని అభినందించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జగదీష్ బాబు మాట్లాడుతూ.. ఏటా 6 వేల మంది విద్యార్థులను విభిన్న రంగాల్లో నిష్ణాతులుగా తీర్చిదిద్దుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో టి.చంద్రశేఖర్, విద్యాసంస్థల చైర్మన్ వి.రాఘవేంద్రరావు, వైస్ చైర్మన్ బి.ఫణిరాజ్, కార్యదర్శి వి.రామకృష్ణ, కరెస్పాండెంట్ లక్ష ్మణరావు, డైరెక్టర్లు మనోహర్, ఉమామహేశ్వరరావు, సత్యనారాయణ, వీరభద్రరావు, డాక్టర్ సి.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు.

## అన్నదాతా సుఖీభవకి అర్హులైన రైతులు నమోదు చేసుకోండి

**తెనాలి టౌన్, మార్చి5,(ప్రభాతవార్త):** తెనాలి మండల వ్యాప్తంగా, అన్నదాత సుఖీభవ పథకానికి అర్హులైన రైతులు నమోదు చేసుకోవాల్సిందిగా, తెనాలి మండల వ్యవసాయశాఖాధికారి సుధీర్ బాబు తెలిపారు. గురువారం పట్టణంలోని మార్కెట్ యార్డులో ఉన్న వ్యవసాయ శాఖ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పంటల నమోదు ప్రక్రియ గడువు మంగళవారంతో ముగిసిందని, ఆయా వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేస్తున్నామని తెలిపారు. పవర్ స్ప్రేయర్లు, డ్రోన్లు వంటి వ్యవసాయ యంత్ర పరికరాల కోసం యాప్ లో బుక్ చేసుకోవాలని సూచించారు. ప్రతి రైతు తప్పనిసరిగా ఈ కేవైసీ నమోదు చేసుకోవాలని తెలిపారు. అన్నదాత సుఖీభవ పథకం తో పాటు ఇతర ప్రభుత్వ సహకారం కోసం అర్హులైన రైతులు రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని, వ్యవసాయాధికారి సుధీర్ బాబు తెలియజేశారు.



## విఆర్ఏల సమస్యలు పరిష్కరించాలి

**నగరం, మార్చి 5, ప్రభాతవార్త:** విఆర్ఏల సమస్యలు పరిష్కరించి, వేతనాలు పెంచాలని నగరం విఆర్ఏల సంఘం అధ్యక్షుడు అంకమ్మరావు అన్నారు. నగరం తహశీల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు



మాట్లాడుతూ విఆర్ఏలకు పేస్కేలు పై జీతాలు అమలు చేయాలని, వన్ టైం సెటిల్మెంట్ ద్వారా ప్రమోషన్లు ఇవ్వాలని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించి ప్రమోషన్లు 70 శాతం అమలు చేయాలని తెలిపారు. ఈ సమస్యల పరిష్కారం దిశగా మార్చి 6 మంగళగిరి సీసీఎల్ఏ కార్యాలయ వద్ద జరిగే సామూహిక రాయబార కార్యక్రమానికి నగరం మండల పరిధిలోని విఆర్ఏ లు పాల్గొని ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవ సహాయం ,ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

# మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించాలి

**బాపట్ల, మార్చి 5, ప్రభాతవార్త:** జిల్లాలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను అత్యంత వైభవంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వి.వినోద్ కుమార్ అధికారులను ఆదేశించారు. గురువారం జిల్లా కలెక్టరేట్‌లోని న్యూ



వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి డిఆర్ఓ, ఆర్డీఓలు, మున్సిపల్ కమిషనర్లు, ఐసీడీఎస్, డిఆర్డీఏ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ఈ నెల 8న జిల్లా కేంద్రంతో పాటు అన్ని నియోజకవర్గ కేంద్రాల్లోనూ ఈ వేడుకలు నిర్వహించాలని అన్నారు. జిల్లా కేంద్రంలో జరిగే ప్రధాన కార్యక్రమానికి సుమారు 3 వేల మంది మహిళలు హాజరవుతారని, అందుకు తగ్గట్టుగా ముందస్తు ఏర్పాట్లు చేయాలని బాపట్ల మున్సిపల్ కమిషనర్‌ను కలెక్టర్ ఆదేశించారు. ప్రతి నియోజకవర్గ కేంద్రంలో కనీసం 500 మంది మహిళలతో కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. వేడుకల నిర్వహణలో వివిధ శాఖల అధికారులు సమన్వయంతో వ్యవహరించాలని సూచించారు. మహిళా సాధికారతను ప్రతిబింబించేలా స్త్రీ శక్తి యాప్, మహిళా పోలీస్, మెప్మా, డిఆర్డీఏ ఆధ్వర్యంలో ప్రత్యేక స్టాళ్లను ఏర్పాటు చేయాలన్నారు. వైద్యారోగ్య శాఖ ద్వారా హెల్త్ క్యాంపులు నిర్వహించాలని, అర్హులైన మహిళా సంఘాలకు మెగా చెక్కులను పంపిణీ చేయాలని పీడీలకు సూచించారు. ముఖ్యమంత్రి కార్యక్రమానికి మహిళల తరలింపురాష్ట్రస్థాయిలో ముఖ్యమంత్రి పాల్గొనే కార్యక్రమం ప్రత్యక్ష ప్రసారం ఉంటుందని, జిల్లా నుంచి సుమారు 600 మంది డ్వాక్రా మహిళలను రాష్ట్రస్థాయి సభకు పంపేందుకు 12 ఆర్టీసీ బస్సులను సిద్ధం చేయాలని రీజనల్ మేనేజర్‌ను ఆదేశించారు. ముఖ్యమంత్రితో మాట్లాడేందుకు జిల్లా నుంచి కొంతమంది మహిళలను సిద్ధం చేయాలని ఐసీడీఎస్ అధికారులకు సూచించారు. ముఖ్యంగా చినగంజాం మండలానికి చెందిన సముద్రపు మొక్కల పెంపకం యూనిట్ మహిళలు ఈ సమావేశానికి వెళ్లనున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలకు రుణాల పంపిణీలో జిల్లా రాష్ట్రంలోనే మొదటి మూడు స్థానాల్లో ఉండాలన్నారు. బ్యాంకుల్లో పెండింగ్‌లో ఉన్న స్త్రీ నిధి, ఉన్నతి రుణాలను తక్షణమే క్లియర్ చేయాలని ఎల్డీఎంను ఆదేశించారు. విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించే ఏపీఎంలపై కఠిన చర్యలు తీసుకోవాలని పీడీలకు సూచించారు. ప్రతి మండలం నుంచి మహిళల విజయగాథలను సేకరించాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డీఆర్ఓ జి.గంగాధర్ గౌడ్, డిప్యూటీ కలెక్టర్ లవన్న, ఐసీడీఎస్ పీడీ రాధామాధవి, డిఆర్డీఏ పీడీ సింగయ్య, మెప్మా పీడీ ఆనంద పాల్, డీఎంహెచ్ఓ ఎస్.విజయమ్మ, వ్యవసాయాధికారిణి విజయ నిర్మల, ఆర్టీసీ ఆర్ఎం విమల మరియు ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

## పారిశుద్ధ్య సిబ్బందికీ జవాబుదారితనం ఉండాలి : మున్సిపల్ కమిషనర్

**తెనాలి మున్సిపాలిటీ, మార్చి5, (ప్రభాతవార్త):** పలుప్రాంతాల్లో పారిశుద్ధ్యపనులను పారిశుద్ధ్య సిబ్బంది పర్యవేక్షించారు. డ్రైన్లు మురుగు బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు కాలువలు వ్యర్థాలతో నిండి ఉండ



జవాబుదారీతనంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ రామ అప్పలనాయుడు సూచించారు. గురువారం పట్టణంలోని 40వ వార్డులో పట్టణ ఆరోగ్యాధికారి మొవ్వ ఏసుబాబు, శానిటరీ ఇన్స్పెక్టర్ లను కలుపుకుని, వార్డులోని టాన్ని గుర్తించి వెంటనే తొలగించాలని ఆదేశం చారు. ప్రజలకు ఇబ్బంది కలుగకుండా చూడాలని, సిబ్బంది మరింత బాధ్యతగా వ్యవహరిస్తూ ప్రజలకు జవాబుదారీగా ఉండాలని సూచించారు.

## యువత, బాలికలు ఆరోగ్యంపై శ్రద్ధ వహించాలి

**నగరం, మార్చి 5, ప్రభాతవార్త:** యువత, బాలికలు ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సీడీపీఓ ఎం. సుచిత్ర అన్నారు. గురువారం చినమట్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో మిషన్ శక్తి ,అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని బాలికల ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలనే అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గర్భంతో ఉన్న



మహిళలకు లింగ నిర్ధారణ చేయడం చట్ట విరుద్ధమని తెలిపారు. సమాజంలో ఆడపిల్లల సంఖ్య తగ్గకుండా ఉండేందుకు ప్రభుత్వం పిసిపి ఎన్ డి టి చట్టాన్ని కఠినంగా అమలుపరుస్తున్నాయని, ఆడపిల్లలు, మగ పిల్లలు అని తేడా లేకుండా పిల్లలను సమానంగా పెంచాలని, బాలికల విద్య ,ఆరోగ్యం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి. చినమట్లపూడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ పుష్పేంద్ర కుమార్ మాట్లాడుతూ యువత 10 సంవత్సరాల నుండి 19 సంవత్సరాల మధ్యలో శారీరిక మానసిక మార్పులు జరుగుతాయని ,ఈ దశలో సరైన అవగాహన ఆరోగ్య పరిరక్షణ ఎంతో అవసరమని వివరించారు. వ్యక్తిగత పరిశుభ్రత, సరైన ఆహారపు అలవాట్లు పాటిస్తే యువత ఆరోగ్యంగా ఎదగగలరని తెలిపారు. టీనేజీ ప్రెగ్నెన్సీలు వల్ల తల్లి మరియు శిశువుకు కలిగే ఆరోగ్య సమస్య లు వివరించి, చిన్న వయసు లో గర్భధారణ జరగడం వల్ల తల్లి ఆరోగ్యం పై ప్రతికూల ప్రభావాలు పడతాయని , శిశువు ఆరోగ్యానికి కూడా ప్రమాదకరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంజూష, పి హెచ్ ఎన్ అంజలీదేవి, సూపర్వైజర్లు నాగలక్ష్మి ,రాధిక తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు యూనిఫామ్ అందజేత

**తెనాలి టౌన్ మార్చి5(ప్రభాతవార్త):** పెదరావూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాంగణంలో గురువారం 22 ఆంధ్ర బెటలియాన్ కమాండింగ్ ఆఫీసర్ కల్నల్ ఎ.ఉదయ్, పర్యవేక్షణలో సుబేదార్ సురేంద్రసింగ్ చేతుల మీదగా జూనియర్ డివిజన్



గ్రూప్ ఆర్మీ ఎన్సిసి (జాతీయ విద్యార్థి సేనా విభాగం )క్యాడెట్స్ కు రెండు జతల యూనిఫామ్, బెల్ట్, క్యాప్, షూ రెండు జతలు, ట్రాక్ షూట్, టీషర్ట్, మొదలగునవి 22 మంది విద్యార్థులకు పంపిణీ కార్యక్రమం నిర్వహించినారు. అనంతరం ఆర్మీ అధికారులు, ఉపాధ్యాయులు, ఎన్సిసి ప్రాముఖ్యత గురించి వివరించారు. ఈ సందర్భంగా ఎన్సిసి క్యాడెట్స్ ని ఆర్మీ అధికారులు, ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ మరియు ఉపాధ్యాయులు అభినందించినారు. ఈ కార్యక్రమం లో సుబేదారు సురేంద్ర సింగ్, ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి పి.సరళ, ఎన్సిసి ఇన్స్ట్రక్టర్ మరియు వ్యాయామ ఉపాధ్యాయురాలు శ్రీమతి ఈ.సామ్రాజ్యం, చిత్రకళోపాధ్యాయులు పణిదెపు వెంకట కృష్ణ, ఉపాధ్యాయులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

# ధీరవనితల స్ఫూర్తితో..ఆత్మవిశ్వాసంతో ముందుకు..!

### బాపట్ల జిల్లాలో ఘనంగా మహిళా దినోత్సవ వారోత్సవాలు

**బాపట్ల. మార్చి 5, ప్రభాతవార్త:** అంతర్జాతీయ మహిళా దినోత్సవ వారోత్సవాల నేపథ్యంలో బాపట్ల జిల్లా పోలీస్ యంత్రాంగం వినూత్న కార్యక్రమాలతో విద్యార్థినుల్లో స్ఫూర్తిని నింపుతోంది. జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ ఆదేశాల మేరకు గురువారం జిల్లా వ్యాప్తంగా ఉన్న విద్యాసంస్థల్లో మహిళా సాధికారతను ప్రతిబింబించే చిత్రాలను ప్రదర్శించారు. చరిత్రలో నిలిచిన ధీరవనితల నుంచి నేటి అంతరిక్ష, క్రీడా రంగాల్లో రాణిస్తున్న మహిళల విజయాలను కళ్లకు కట్టినట్లు వివరించారు. జిల్లాలోని పోలీసు అధికారులు నేరుగా పాఠశాలలు, కళాశాలలకు వెళ్లి విద్యార్థినులతో ముఖాముఖి నిర్వహించారు. చిత్ర ప్రదర్శన అనంతరం విద్యార్థినులకు మహిళా చట్టాలపై అవగాహన కల్పించారు. ఆపద సమయంలో యాప్‌ను ఎలా వినియోగించాలి. తక్షణ సహాయం ఎలా పొందాలి. అత్యవసర నంబర్లు: ఆపదలో ఉన్నప్పుడు సంప్రదించాల్సిన కీలక నంబర్లపై అవగాహన. కల్పించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ బి.ఉమామహేశ్వర్ మాట్లాడుతూ నేటి తరం విద్యార్థినులు భయపడకుండా ధైర్యంగా ముందుకు సాగాలన్నారు.. చదువుతో పాటు జీవితంలో ఎదురయ్యే సవాళ్లను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కోవాలన్నారు. ప్రతి విద్యార్థినిలో పట్టుదల ఉంటే ఎంతటి లక్ష్యాన్నైనా సాధించవచ్చు. ధీరవనితల జీవితాలు మీకు ప్రేరణ కావాలి" అని ఆకాంక్షి



ంచారు. జిల్లాలో మహిళల భద్రత కోసం ప్రత్యేకంగా 5 శక్తి బృందాలను ఏర్పాటు చేసామన్నారు.. వేధింపులకు గురైతే మౌనంగా ఉండకుండా వెంటనే పోలీసులను సంప్రదించాలన్నారు.. ఫిర్యాదు చేసిన వారి వివరాలు పూర్తిగా గోప్యంగా ఉంచడం జరుగుతుంది అన్నారు. పోలీసు శాఖ చేపట్టిన ఈ వినూత్న కార్యక్రమం పట్ల విద్యార్థినులు, ఉపాధ్యాయులు హర్షం వ్యక్తం చేశారు. తమలో మనోధైర్యాన్ని నింపేందుకు ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని విద్యార్థినులు పేర్కొన్నారు.

## మాజీ మండల అధ్యక్షులు కోపల్లె బాబు మృతి

**తెనాలి టౌన్ మార్చి5(ప్రభాతవార్త):** తెనాలి మండల పరిషత్ మాజీ అధ్యక్షుడు కోపల్లె బాబు (57)బుధవారం రాత్రి రూరల్ గ్రామం కంచర్లపాలెం లోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఇంటి వద్ద ఉండి చికిత్స తీసుకుంటున్నారు. ఆరోగ్యం విషమించడంతో బుధవారం రాత్రి కంచర్లపాలెం లోని ఆయన స్వగృహంలో మృతి చెందారు. కోపల్లె బాబు కి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. బాబు మృతి పట్ల పలువురు రాజకీయ ప్రముఖులు సన్నిహితులు తమ సంతాపం ప్రకటించి, ఆయన భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా దివంగత కోపల్లె బాబుతో తమకున్న అనుబంధాన్ని గుర్తు చేసుకున్నారు. మండల అధ్యక్షుడిగా గ్రామాల అభివృద్ధికి పెద్ద ఎత్తున నిధులు కేటాయించి, అనేక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిటమే కాకుండా, అభివృద్ధిలో అందరినీ కలుపుకుపోయే మనస్తత్వం కలవాడని ఆయన సన్నిహితులు పేర్కొన్నారు ఈ సందర్భంగా వారి కుటుంబానికి తమ ప్రగాఢ సానుభూతి తెలుపుతున్నామన్నారు.



## పారాలీగల్ వాలంటీర్ల నియామకానికి దరఖాస్తు చేసుకోవాలి

**రేపల్లె, మార్చి 5, ప్రభాతవార్త:** పారాలీగల్ వాలంటీర్ల నియామకానికి సంబంధించి ఆసక్తి గల అభ్యర్థుల నుంచి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రేపల్లె సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల గురువారం తెలిపారు. మెట్రిక్యులేషన్‌లో ఉత్తీర్ణత సాధించి సంపూర్ణ గ్రహణశక్తి, మంచి ఆరోగ్యం కలిగి ఉండే అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని ఆమె సూచించారు. ఉపాధ్యాయులు, రిటైర్డ్ ఉపాధ్యాయులు, రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగులు, సీనియర్ సిటిజన్లు, అంగన్‌వాడీ కార్యకర్తలు, వైద్యులు, విద్యార్థులు, లా విద్యార్థులు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. గుంటూరు జిల్లా న్యాయసేవాధికార సంస్థ కమిటీచే ఇంటర్వ్యూ నిర్వహించి పారా లీగల్ వాలంటీర్లను ఎంపిక చేయడం జరుగుతుందని సీనియర్ సివిల్ జడ్జి వెన్నెల వివరించారు. ఈ నెల 12వ తేదీ లోపు అర్హులైన అభ్యర్థులు 10వ తరగతి సర్టిఫికెట్, కుల ధృవీకరణ పత్రం కాపీలతో పాటు మెయిల్ ఐడి, ఫోన్ నెంబరు తదితర వివరాలతో దరఖాస్తులను రేపల్లె మండల న్యాయ సేవాధికార సంస్థ కార్యాలయంలో స్వయంగా లేదా పోస్టల్ ద్వారా లేదా ఫైలింగ్ బాక్స్‌లో సమర్పించాల్సి ఉంటుందని ఆమె సూచించారు.

## నేడు విద్యుత్తు సరఫరా నిలిపివేత

**తెనాలి మున్సిపాలిటీ మార్చి5(ప్రభాతవార్త):** తెనాలి పట్టణంలో ఆరవ తేదీ శుక్రవారం 11 కెవి విద్యుత్ లైన్లు మరమ్మత్తులు దృష్ట్యా మరియు విద్యుత్ లైన్ లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలు తొలగించు కారణంగా శుక్రవారం పట్టణంలోని రామస్వామి పేట మరియు రైల్వే స్టేషన్ రోడ్డు ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుండి మధ్యాహ్నం 1గంటల వరకు అదేవిధంగా బాలాజీ రావు పేట, మసీదు సెంటర్, ఎడ్ల లింగయ్య కాలనీ, కటేవరం రోడ్డు, మహేంద్ర కాలనీ, ప్రాంతాల్లో మధ్యాహ్నం రెండు గంటల నుండి సాయంత్రం ఐదు గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయబడుతుందని ఏపీ సిపిడిసిఎల్, తెనాలి డివిజన్ అసిస్టెంట్ ఇంజనీర్ బోరుగడ్డ అశోక్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. కావున పట్టణ ప్రజలు, విద్యుత్ వినియోగదారులు గమనించి విద్యుత్ శాఖ వారికి సహకరించవలసిందిగా కోరుతున్నాం అన్నారు.

